# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 14- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 304 | పేజీలు 07 | వెల : 6/-


# ప్రశాంతంగా ఎన్నికలు..



- తుది పోలింగ్ శాతం నేడు వెల్లడిస్తాం : సీఈవో వికాస్‌రాజ్
- మొత్తంగా రూ.330 కోట్ల సొత్తు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో 70శాతం వరకు పోలింగ్ నమోదయ్యే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నట్లు సీఈవో వికాస్‌రాజ్ వెల్లడించారు. కానీ తుది పోలింగ్ శాతం మంగళవారం విడులయ్యే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రాత్రి వరకు కూడా కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి ఉన్నారని, పోలింగ్ శాతం సిద్ధం చేసేందుకు సమయం పడుతుందని తెలిపారు. అయితే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన పేర్కొన్నారు. తుది ఓటింగ్ శాతం ఎంతనే వివరాలను మంగళవారం వెల్లడిస్తామని తెలిపారు. పోలింగ్ సందర్భంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పలు కారణాలపై 38 కేసులు నమోదు చేసినట్లుగా తెలిపారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం పోలింగ్ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడిన వికాస్‌రాజ్ రాష్ట్రంలో పోలింగ్ శాతం సంతృప్తికరంగా నమోదైందని పేర్కొన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న వాహనాల్లోనే ఈవీఎంలు తరలిస్తామన్నారు.

## మొత్తంగా రూ.330 కోట్ల సొత్తు స్వాధీనం

ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి రూ.330 కోట్లు సొత్తు స్వాధీనం చేసుకున్నట్లుగా సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14 వందల కేంద్రాల్లో పోలింగ్ రాత్రి వరకూ కొనసాగుతోందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 స్ట్రాంగ్ రూమ్ లు ఏర్పాట్లు చేసినట్లుగా వివరించారు. ఈవీఎంలు తెల్లవారుజాము వరకు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరతాయని తెలిపారు. కచ్చితమైన పోలింగ్ శాతం మంగళవారం మధ్యాహ్నం వరకు తెలుస్తుందన్నారు. పోలింగ్ పై మంగళవారం స్క్రూటినీ ఉంటుందని, ఎక్కడైనా రీ-పోలింగ్ అవసరమైతే మంగళవారంనాడు తెలుస్తుందని వివరించారు. ఆయన ఎస్‌ఆర్‌నగర్‌లోని ఆదర్శ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుందని చెప్పారు. ఓటర్లు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకుంటున్నట్లు చెప్పారు. ఓటు హక్కు ఉన్నవారు బాధ్యతగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన ఉదయమే పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం వర్షం కారణంగా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరడానికి కొంత జాప్యమైందని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5 గంటల 30 నిమిషాల నుంచి 6 గంటల 30 నిమిషాల మధ్య రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించారని చెప్పారు. అనంతరం మెయిన్ పోలింగ్ ప్రారంభమైందని పేర్కొన్నారు. 13 సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ ముగిసిందని వెల్లడించారు.

# సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మావైపే



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీజేపీ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు, కుంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు రానున్నాయని, దేశమంతా ప్రజాస్వామ్య పండగ జరుపుకుంటామని ఆ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు, కుంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ కొత్త శక్తిగా మారుతుందని పేర్కొన్నారు. 2023 ఎన్నికల్లో ఇతర పార్టీలకు ఓటు వేసిన వారంతా.. ఈసారి బీజేపీకి మద్దతుగా నిలిచారని స్పష్టం చేశారు. యువకులు, మహిళలు ఏకమై బీజేపీని ఆదరించారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తగ్గినా.. పోలైన ఓట్లు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని మాకు సమాచారం వచ్చిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. '2019 పార్లమెంటు ఎన్నికల్లో 62.7శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి పోలింగ్ పర్సెంటేజ్ 65 శాతం దాటుతుం దని తెలుస్తుంది. అన్ని నియోజకవర్గాల్లో బీజేపీకి ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా.. మోదీకి అండగా నిలిచారు. 2023 ఎన్నికల్లో ఇతర పార్టీలకు వేసిన వారంతా.. ఈసారి బీజేపీకి మద్దతుగా నిలిచారు. యువకులు, మహిళలు ఏకమై బీజేపీని ఆదరించారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తగ్గినా.. పోలైన ఓట్లు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని మాకు సమాచారం వచ్చింది. ఓటింగ్ తగ్గటానికి చాలా కారణాలున్నాయి. చాలామంది ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు వెళ్లడం, తదితర కారణాలతో ఓటింగ్ తగ్గిందని తెలుస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం సంతోషకరం. సహకరించిన అన్ని పార్టీల కార్యకర్తలకు ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కుటిల యత్నాలను ప్రజలు పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ కార్యకర్తలే వారి మాటలను సీరియస్ గా తీసుకోలేదు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తగ్గినా బీజేపీకి అనుకూలంగా ఉందని భావిస్తున్నాను. మేము ముందుగా చెప్పినట్లుగా.. ఈ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు రానున్నాయి. మా పార్టీ అభ్యర్థులపై తీవ్ర స్థాయిలో దుష్ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు.. వారి నాయకుల మాటలను పట్టించుకో లేదు. బీజేపీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఎన్నికలకు ముందు బండి సంజయ్ నేతృత్వంలో వివిధ యాత్రలు చేశాం. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు, అనంతరం పార్లమెంటు- ఎన్నికలకు శ్రమించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఇవాళ జరిగిన పోలింగ్‌తో బీజేపీ తెలంగాణలో కొత్త శక్తిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. కేంద్ర పార్టీ అనేక రకాలుగా మాకు సహకరించింది. తెలంగాణ అభివృద్ధికి నడ్డా నాయకత్వంలో సంపూర్ణ సహకారం లభించింది" అని కేంద్రమంత్రి వివరించారు.

## సికింద్రాబాద్‌లో బీజేపీ విజయం ఖాయం..

"ఓటింగ్ శాతంతో సంబంధం లేకుండా సికింద్రాబాద్‌లో బీజేపీ విజయం సాధిస్తుంది. అందులో అనుమానం లేదు. అర్బన్ ఏరియాలో ఓటర్ లిస్టుకు సంబంధించిన సంస్కరణలు జరగాలి. ఓటర్ లిస్టును ప్రభుత్వం వెరిఫికేషన్ చేయాలి. చనిపోయిన ఓటర్ల పేర్లు ఇచ్చినా తొలగించ లేదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వేల ఓట్లను తొలగించారు. వేల ఓట్లను డిలీట్ అని పేర్కొన్న జాబితాను నిన్న రాత్రే మాకు ఇచ్చారు. కుట్రపూరితంగా ఈ తొలగింపు జరిగింది. ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తే బాగుండేది. మా ఇంట్లో నా ఓటు ఒక దగ్గర, మా బాబు ఓటు మరో దగ్గర ఉంది. రానున్న రోజుల్లో దీనిపై ఆలోచన చేసి చాలా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఈ పండుగను ప్రజాస్వామ్య పండుగలా జరుపుకోవాలని మోదీ చెప్పారని మాత్రమే తాను చెప్పాను.

# బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

లోక్‌సభ ఎన్నికల్లో అద్భుతమైన పోరాటపటిమ ప్రదర్శించిన క్షేత్రస్థాయి భారత రాష్ట్ర సమితి శ్రేణులు అందరికీ, పార్టీ నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఎదురుదెబ్బలు ఎన్ని కొట్టావు అన్నది కాకుండా ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా సవాళ్లు ఎదుర్కొనీ తిరిగి నిలబడి పోరాటం చేశామన్నదే ముఖ్యం అని వెల్లడించారు. కష్టపడిన పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత తిరిగి బలంగా నిలబడి కొట్లాడడం ఆషామాషి వ్యవహారం కాద న్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన నిబద్ధతతో పార్టీ అధ్యక్షులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఎన్నికల్లో ప్రజామోదం కోసం కొట్లాడిన తీరు అద్భుతం అన్నారు. గత ఐదు నెల లుగా సామాజిక మాధ్యమాల్లో పార్టీ కోసం పని చేసిన, ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్‌కి కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీ సోషల్ మీడియా వారియర్లకు, కార్యకర్తలకు ఇతర పార్టీల మాదిరి ఏలాంటి చెల్లింపులు చేయకుండా పార్టీ మీద తెలంగాణ మీద ప్రేమతో పనిచేశారని కొనియాడారు. కేవలం తెలంగాణ మీద ఉన్న ప్రేమ, కేసీఆర్ పైన ఉన్న అచంచలమైన విశ్వాసంతో తమ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తమ వాణిని బలంగా వినిపించారని, అద్భుతంగా కొట్లాడారన్నారు. తమ పార్టీ శ్రేణులు చేసిన ఈ పోరాటం గొప్ప ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో పాటు తమ వెంట నిలిచిన తెలంగాణ ప్రజలందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్రంలో మరో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ వందరోజుల పరిపాలన పార్లమెంట్ ఎన్నికలకు రెఫరెండం
- తెలంగాణకు పెట్టుబడులు తగ్గించేందుకు బీజేపీ కుట్ర : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణకు బీజేపీ అత్యంత ప్రమాదకరమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ వందరోజుల పాలనకు ఈ పార్ల మెంటు ఎన్నికలు రెఫరెండమని చెప్పారు. సోమవారం పార్ల మెంట్ ఎన్నికల సందర్భంగా వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో కుటుంబ సమేతం గా సీఎం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని, మిగతా గ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే పదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు సంక్షేమ రాష్ట్రంగా నడిపించే బాధ్యత తమదేనన్నారు. బీజేపీ శాంతి భద్రతలను దెబ్బతీసి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసి, ఇక్కడికి వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు తరలించాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టి మత ప్రాతిపదికన విడదీయడంతో అక్కడ ఎవరూ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. అలాంటి పరిస్థితే తెలంగాణాలోనూ సృష్టించేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. బీజేపీకి పడే ప్రతి ఓటూ తెలంగాణ రాష్ట్రం సర్వనాశనం కావడానికి దారితీస్తుంద న్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు వచ్చాయని, పార్లమెంట్ ఎన్నికల్లో అంతకుమించి వస్తాయని భరోసా వ్యక్తం చేశారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తుందని 400 సీట్లు ఏ విధంగా వస్తాయని ప్రశ్నించారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవని, సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. దేశ ప్రజలకు మోడీ మాయమాటలు చెబుతు న్నారన్నారు. ఇండియా కూటమి పేరుతో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుంటే బీజేపీ మాత్రం నరేంద్ర మోడీ పేరుతో ఓట్లు అడుగుతుందని తెలిపారు. మోడీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా, నవనీత్‌కౌర్ 15 సెకండ్ల కామెంట్స్‌పైనా ఎలక్షన్ కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా ఎలా ఇచ్చామో పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టంచేశారు. కేసీఆర్‌పై తనకు సానుభూతి ఉందని, మానసిక ఒత్తిడి, నిరాశ, భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, శ్రీరాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, టీపీసీసీ ప్రతినిధి ఎండీ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (14-05-24)F_times of varha main (13-2).qxd 5/14/2024 6:03 AM Page 2





## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబై:** భారతీయ షేర్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ 50 సోమవారం పుంజుకున్నాయి. ముఖ్యంగా హెచ్ డిఎఫ్ సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, టిసిఎస్ షేర్లలో పెద్ద ఎత్తున కొనుగోళ్ల కారణంగా మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 111.66 పాయింట్లు లేక 0.15 శాతం పెరిగి 72776.13 వద్ద, నిఫ్టీ 48.85 లేక 0.22 శాతం పెరిగి 22104.05 వద్ద ముగిసింది. నిఫ్టీలో ప్రధానంగా సిప్లా, ఏషియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్ ఎస్ఈజెడ్, దివీస్ ల్యాబ్స్ లాభపడగా, టాటా మోటార్స్, బిపిసిఎల్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్ టిపిసి నష్టపోయాయి. బంగారం ధర రూ. 721 పతనమై 72010.00 వద్ద ట్రేడయింది. డాలరుతో రూపాయి మారకం 0.02 పైసలు పెరిగి రూ. 83.52 వద్ద స్థిరపడింది.

# ముగిసిన పార్లమెంటు ఎన్నికలు ప్రక్రియ

- ఉదయం పూటే పోలింగ్ కేంద్రానికి బారులు తీరిన ఓటర్లు
- ఒంటి గంటకే 50 శాతం దాటిన పోలింగ్
- అవాంఛనీ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ చంద్రుగొండ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా వాతావరణంలో ముగిశాయి. మండల వ్యాప్తంగా 27 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఓటర్లు ఉదయమే భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిట్ట మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఓటర్లు లేక పోలింగ్ కేంద్రాలు వెలవెల బోయాయి.



ఏజెన్సీ ప్రాంతాల్లో, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే ఉండటంతో ఓటర్లు ఉదయం పూటే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకొని సంబరం వ్యక్తం చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టెంట్లు, చల్లటి మంచినీరు, పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మండల వైద్యాధికారులు డాక్టర్ కనకం తనూజా, వెంకట ప్రకాష్, ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను



ఏర్పాటు చేసి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల్లో, గ్రామాల్లో, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. గ్రామాల్లో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించారు. పోలింగ్ సరళిని తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి, సెక్టోరియల్ అధికారి సాయి కృష్ణ, అక్బర్ బాబా, ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

స్వగ్రామం బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం గ్రామంలో సతీమణి పుష్ప తో కలిసి పార్లమెంట్ ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి . ఆయన వెంట వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బారాస నాయకులు, కార్యకర్తలు ,తదితరులున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

స్వగ్రామం బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం గ్రామంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఓటు హక్కును వినియోగించుకున్న భరసా రాష్ట్ర నాయకులు, బారాస బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .ఆయన వెంట వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బారాస కార్యకర్తలు, నాయకులు, తదితరులున్నారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్య

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన కాయితోజు విజయలక్ష్మి(40) బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానిక ఎస్సై సందీప్ కుమార్ కథనం ప్రకారం గత పన్నెండేళ్ల నుంచి అనారోగ్యంతో బాధ పడుతూ జీవితంపై విరక్తి చెంది సోమవారం గ్రామ శివారులోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

# ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

### కమీషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్,ఐజి తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించారు. అందులో భాగంగా జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పంగిడి సోమారం లోని ప్రభుత్వ పాఠశాల, చెన్నూర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి పట్టణంలోని బజారు ఏరియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, అదేవిధంగా రామన్ పల్లి వద్ద ఉన్న అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆయన పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి, విధి నిర్వహణలో ఉన్న అక్కడి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ తరువాత పోలింగ్ పరికరాలను కౌంటింగ్ కేంద్రాలకు తరలింపు గురించి పలు ఆదేశాలు, సూచనలు అందజేశారు. ఈసందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా, పటిష్టమైన భద్రత



ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ, పోలీసులకు సహకరించడం జరుగుతుందన్నారు.ప్రజలందరు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని, వారికి పోలీస్ సిబ్బంది భద్రత కల్పిస్తూ, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో సెల్ ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతాలలో శాటిలైట్ ఫోన్ లను ఉపయోగించడం జరుగుతుందని, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో, ఫెర్రి పాయింట్స్ వద్ద, పోలింగ్ బూత్ ప్రాంతాలలో డ్రోన్ కెమెరా తో నిరంతర పర్యవేక్షణ, నిఘా కొనసాగుతుందని, స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ పార్టీ లతో ఏరియా డామినేషన్, కూబింగ్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. సిపి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి రమేష్ , జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, మంచిర్యాల ఏసిపి ప్రకాష్,



టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని 1 టౌన్ సిఐ ఇంద్ర సేన్, మంథని సిఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సిఐ కృష్ణ, చెన్నూర్ రూరల్ సిఐ సుధాకర్, చెన్నూర్ సిఐ రవీందర్, బెల్లంపల్లి టౌన్ సిఐ దేవయ్య, రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్,ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



నాలుగో దశ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పట్టణంలో ఎన్నికలలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుండి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరుగుతున్నప్పటికీ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన రాష్ట్రంలోని 13 నియోజకవర్గాలలో సాయంత్రం నాలుగు గంటల వరకే ముగియనుండగా చెన్నూరు నియోజకవర్గంలో సైతం నాలుగు గంటలకే ఓటింగ్ ముగిసింది. నాలుగు గంటల అనంతరం సైతం పోలింగ్ కేంద్రాలలో క్యూ లైన్ లో ఉన్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారు. సాయంత్రం 5 గంటల వరకు అందిన సమాచారం మేరకు చెన్నూరు నియోజకవర్గంలో 68 శాతం పోలింగ్ నమోదు కాగా, జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలైన మంచిర్యాల నియోజకవర్గంలో 59.78 శాతం, బెల్లంపల్లి నియోజకవర్గంలో 70.53 శాతం పోలింగ్ నమోదైంది. అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 63.86 శాతం ఓటింగ్ జరిగినట్లు తెలియ వచ్చింది. ఓటింగ్ ప్రక్రియ పూర్తై అయ్యే సరికి ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం కలదు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.కాగా జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెల్లువడనున్నాయి.

## వృద్ధులకు, వికలాంగులకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారికి ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ అండగా నిలిచింది. పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న వికలాంగులను, వృద్ధులను సొసైటీ ఆధ్వర్యంలో ఆటోల ద్వారా ఎన్ని పోలింగ్ కేంద్రాలకు తరలించి, వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకారం అందించారు. వారు ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం తిరిగి వారిని వారి ఇంటికి చేర్చారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ అధ్యక్షుడు నదిపాట రాజ్ కుమార్, సభ్యులు ఎండి జావిద్ పాషా, చరణ్, చింటూ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### మెదక్ పార్లమెంట్ నియోజవర్గం లో 71.33శాతం పోలింగ్

### జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ పార్లమెంటు నియోజకవర్గాల్లో . ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ సజావుగా ముగిసింది. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహన.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సాయంత్రం 6 గంటలలోపు పోలింగ్ స్టేషన్ల క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఈవిఎం లను నర్సాపూర్ బవరిట్ కాలేజీ లో ఏర్పాటుచేసిన రిసెప్షన్ సెంటర్ కు తరలించి అక్కడ ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములో భద్రపరచనున్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశమందిరంలో లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సక్రమంగా, సజావుగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన ఓటర్లకు, ప్రజలకు భాగస్వాములైన అధికార యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ఎన్నికల సమాచారం ఎప్పటి కపుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులను ఆయన అభినందించారు.





## పోలింగ్ కేంద్రం సందర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె సోమవారం మండల కేంద్రం లోని పోలింగ్ కేంద్రాన్ని యం పిడిఓ హరిసింగ్ సందర్శిం చిన అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేసి ఓటర్ల కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండలం లోని సుమారు 48 పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు మండల ఎన్నికల అధికారి సంఘమిత్ర తెలిపారు, ఓటు వేయడానికి వచ్చిన వృద్దులు వికలాంగులకు వీల్ చైర్ సహాయం తో ఓటు వేసే సదుపాయం కల్పించడంతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు త్రాగునీటి కొరత లేకుండా నీటి సౌకర్యం కల్పించారు పోలింగ్ కేంద్రాల వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం తోపాటు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బందినీ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందో బస్తు ఏర్పాటు చేశారు ఎండ వేడిమి కి ఇబ్బందులు కలుగకుండా టెంట్ వేసి ఓటర్ల ను ప్రతి గ్రామంలో ఆయా గ్రామాల కార్యదర్శి లు బి యల్ ఓ లు ఆశ కార్యకర్త లు గ్రామ పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఉపయోగించుకొని ఉదయం ఏడు గంటల కు మొదలైన పోలింగ్ సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ ప్రశాంత వాతావరణం లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండలం లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఈ కార్యక్రమం లో తహశీల్దార్ సంఘమిత్ర యం పి డి ఓ హరి సింగ్ యస్ ఐ యాధ వేందర్ రెడ్డి ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 14-05-2024



# మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువత







**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
నాలుగో దశ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్ల మెంట్ నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు శాసనసభ నియోజకవర్గం లోని పట్టణంలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువత తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓటు వేసిన అనంతరం యువత సెల్ఫీలు దిగి, సోషల్ మీడియా వేదికగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో తాము సైతం భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉ ఒదన్నారు. ప్రతి ఒక్కరు శ్రమ అనుకోకుండా తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు.

# వృద్దులు వికలాంగులకు వీల్ చైర్ సహాయం

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**





చిన్నగూడూరు మండల కేంద్రంలోపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారిని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న వికలాంగులను, వృద్ధులు వీల్ చైర్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించి, వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకారం అందించారు. వారు ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం తిరిగి వారిని వారి ఇంటికి వెళ్లే విధంగా సదుపాయం చేర్చారు ఈ సందర్భంగా ఎస్సై రఘునీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు కానిస్టేబుల్ నరేష్ ఎం పి ఓ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా సోమవారం బాన్సువాడ నియోజకవర్గంలో ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలించిన బారాస పార్టీ రాష్ట్ర నాయకులు, బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .బాన్సువాడ పట్టణం తోపాటు బాన్సువాడ గ్రామీణ మండలం బీర్కూర్ మండలం, నసురుల్లాబాద్ మండల గ్రామాలలో ఓటింగ్ సరళిని పరిశీలించిన పోచారం భాస్కర్ రెడ్డి . అనంతరం బారాస నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ పోలింగ్ సరళి సక్రమంగా జరిగేలా జాగ్రత్త పడాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బారాస కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

# సామాన్యుడిలా ప్రజలలో మమేకమై ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు

## క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా చర్యలు

## జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

**టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి**





ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఓటర్లు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం పోలింగ్ డే సందర్భంగా మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల్ ఔరంగాబాద్ ప్రాథమిక పాఠశాల 211 పోలింగ్ కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ సతీ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు తన సందేశాన్ని తెలియజేస్తూ ఓటు హక్కు మాత్రమే కాదని బాధ్యతగా ప్రతి ఓటరు వినియోగించుకోవాలని కోరారు. పార్లమెంట్ కాన్స్టెన్సీ పరిధిలో పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని 6 గంటల వరకు పోలింగ్ కేంద్రం లోపలి ఉన్నవారికి టోకెన్లు అందించడం జరుగుతుందని వారు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని వివరించారు. వాతావరణం ప్రశాంతంగా ఉందని ఎండ వేడిమి కూడా లేదని సెలవు రోజు అని ఎవరూ కూడా ఇంట్లో ఉండకుండా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, అత్యవసర పరిస్థితులలోఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు అందించడం వాటిపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఉదయం ఏడు గంటలకు 9 గంటల వరకు 10. 99% శాతంగా నమోదు అయిందని, మన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ నారాయణ సంబంధిత పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్లంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని సోమవారం పరిశీలించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి .బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం, పోచారం తాండ, రాంపూర్, ఇబ్రహీంపేట్, బోర్లాం క్యాంపు, బోర్లాం, కొయ్యగుట్ట, తాడ్కోల్, కొల్లూరు, బాన్సువాడ పట్టణం, బీర్కూరు మండలం దామరంచ, రైతునగర్, అన్నారం చించోలి, కిష్టాపూర్, బీర్కూరు, తిమ్మాపూర్, నస్రుల్లాబాద్ మండలం మైలారం, నాచుపల్లి, వర్ని మండలం వడ్డేపల్లి, శ్రీనగర్, వర్ని, చందూరు మండల కేంద్రం, మోస్రా మండలం గోవూరు, మోస్రా, గణపూర్, రుద్రూరు మండలం బొప్పాపూర్, రుద్రూరు మండల కేంద్రం, కోటగిరి మండల కేంద్రం, పోతంగల్ మండలం జల్లపల్లి ఫారం, జల్లపల్లి ఆబాది, పోతంగల్ మండల కేంద్రం లలో ఎన్నికల కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించిన పోచారం . ఈ సందర్భంగా స్థానిక బారాస ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆయా మండలాల బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బారాస కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం లో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సరళిని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి పరిశీలించారు. బాన్సువాడ మున్సిపల్ కేంద్రం తో పాటు గ్రామీణ మండలంలోని పోలింగ్ కేంద్రాలు, నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని స్థానిక కాంగ్రెస్ నాయకులకు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి ఇబ్బంది తలెత్తకుండా అవసరమా అన్ని మౌలిక వస్తువులు కల్పనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కృషి చేయాలని సూచించారు. బాన్సువాడ నియోజకవర్గం లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళి పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపునకు అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ,కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతభివందనాలు తెలిపారు. అయినవెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహరిల్ శ్రీనివాసరావు తో పాటు పాత బాలకృష్ణ గుప్తా, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

# బాన్సువాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాన్సువాడ నియోజకవర్గం లోని 236 పోలింగ్ కేంద్రాలలో సంబంధిత అధికారులు అవసరాలకు కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ తీరు సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఉదయం ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీ సంఖ్యలో తరలివచ్చినప్పటికీ, మధ్యాహ్నం కొద్దిగా మందకోడిగా కొనసాగగా, సాయంత్రం మళ్ళీ చివరి సమయంలో ఓటర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆయా పార్టీల నాయకులు, మద్దతుదారులు, ఓటర్లను కలుస్తూ తమ పార్టీ గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది. పోలింగ్, రెవెన్యూ ,పోలీస్ అధికారుల పకడ్బందీ వ్యవస్థ నడుమ ప్రశాంత వాతావరణంలో బాన్సువాడ నియోజకవర్గం లో పార్లమెంట్ ఎన్నికల తంతు ముగిసింది.

# ఓటు హక్కును వినియోగించుకున్న గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీ పోలింగ్ బూత్ లో భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గం కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం బాన్సువాడ నియోజకవర్గం లో కొనసాగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట భాజపా నాయకులు, కార్యకర్తలు, భాజపా కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న బిసి లీడర్ తెల్ల హరికృష్ణ, సదాలక్ష్మి, ఆకుల విక్రమ్



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ 122 డివిజన బాగ్ అమీర్ వార్డ్ ఆఫీస్ లో వారి ఓటును వేసి ఓటు హక్కును వినియోగించుకున్న మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, సదా లక్ష్మి, ఆకుల విక్రమ్ కుమార్, తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ జిల్లా లో ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును ఓటు వేసి వినియోగించాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప సదవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా మీ బూతుల్లో ఓటును వేసి హక్కును వినియోగించాలని కోరారు. పోరాడితే రాజు, అమ్ముకుంటే బానిస, నేను నా దేశ ప్రజల చేతికి పదునైన కత్తి ఏది ఇవ్వలేదు, నేను ఇచ్చింది ఓటు హక్కు మాత్రమే, అది కత్తి కంటే పదునైనది, దానీ సహాయంతోనే పోరాడి రాజు అవుతారో.. అమ్ముకొని బానిసలవుతారో.. తేల్చుకోవాల్సింది ఓటరులే అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు అని గుర్తు చేసుకున్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ మండలంలోని తాడుకోలు గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ,ఏనుగు రవీందర్ రెడ్డి గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఘనంగా మాజీ స్పీకర్ పోచారం దంపతుల 59వ వివాహ వార్షికోత్సవ వేడుకలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



తమ 59వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బాన్సువాడ లోని నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ శాసనసభ సభాపతి,మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి-పుష్ప దంపతులు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ డీసీసీబీ చైర్మన్, భరసా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి పోచారం భాస్కర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి , కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల విలువలు వెలకట్ట లేనివి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యంరెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్**



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు పట్టుదల తో పనిచేసిన ప్రజా ప్రతినిధులకు ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యం రెడ్డి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిషాలు కష్టపడి శ్రమించిన కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధం కలిగి ఉండి అంకితభావంతో మీరు పడిన కష్టం తపన నాతో పాటు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

TIMES OF VARTHA (14-05-24)F_times of varha main (13-2).qxd 5/14/2024 6:03 AM Page 4

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
14-05-2024



# ఎల్.బి. నగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 46.26 శాతం ఓటింగ్ నమోదు

### పార్లమెంట్ ఎన్నికలపై ఆసక్తి చూపని ఓటర్లు

### భానుడు కరుణించిన ఇంటికే పరిమితమైన ఓటర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




తమ ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలక సమయమైన పార్లమెంట్ ఎన్నికలపై ఓటర్లు ఎలాంటి ఆసక్తి చూపలేదు. దీంతో చాలా పోలింగ్ స్టేషన్ల వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు పోలింగ్ శాతం మంద కొడిగా కొనసాగింది. అధికారులు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ లో మొత్తంగా 46.26 శాతం ఓటింగ్ నమోదయింది. ఓటు యొక్క విలువను తెలియజెప్పేలా ఎన్నికల అధికారులు, వార్త పత్రికలు,సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసిన అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టిన ఓటర్లలో చైతన్యం రాలేదు. ఐదేళ్ల దేశ భవిష్యత్తుపై ఓటర్లు దృష్టి సారించలేదు. వేసవికాలంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ఉన్న ప్రస్తుత తరుణంలో ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే కీలకమైన ఎన్నికల సమయమని భావించి కాబోలు భానుడు కాస్త తన ప్రతాపాన్ని పక్కకు పెట్టాడు. దీంతో వాతావరణం కాస్త అనుకూలించి చల్లబడింది.అయినా ఓటర్లు గడప దాటి బయటకి రాలేదు. దీంతో పోలింగ్ స్టేషన్ లు వెలవెల పోయాయి.ఓటర్ల కోసం పోలింగ్ సిబ్బంది ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి ఎన్నికల్లో వస్తున్న తక్కువ పోలింగ్ శాతమే తిరిగి పునరావృతం అయింది.ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ విజయంపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. తగ్గిన పోలింగ్ శాతం ఎవరి గెలుపుకు దోహదపడుతుందో,ఎవరి ఓటమికి కారణం అవుతుందో వేచి చూడాల్సిందే.

## మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదాల్లో 8 మంది మృతి



మధ్యప్రదేశ్‌లోని సియోని, రాజ్‌గఢ్, ఛింద్వారా జిల్లాలలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 8 మంది మరణించగా మరో 20 మందికి పైగా గాయపడ్డారు. సియోనిలోని ఆదెగావ్ పోలీసు స్టేషన్ పరిధిలోగల హినోతియా గ్రామంలో సోమవారం ఉదయం ఒక ఎస్‌యువి బోల్తాపడి ముగ్గురు వ్యక్తులు మరణించగా వధూవరులతో సహా మరో ఐదుగురు గాయపడ్డారు. రాజ్‌గఢ్‌లోని కురేవర్ పోలీసు స్టేషన్ పరిధిలో 46 నంబర్ నేషనల్ హైవేపైన సోమవారం ఉదయం ఒక మిలిటరీ ట్రక్కును మరో రెండు వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించగా మరో 15 మంది గాయపడ్డారు. ఛింద్వారా జిల్లాలో ఆదివారం రాత్రి ఎస్‌యువి బోల్తా పడి ముగ్గురు మహిళలు మరణించగా మరో నలుగురు గాయపడ్డారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సోమవారం పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని వీవీ నగర్ అపార్ట్స్ వెల్ఫేర్ పోలింగ్ బూత్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మద్దతు తెలుపాలని, బ్యాలెట్ బాక్స్ లో క్రమ సంఖ్య 02 కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరారు..

## ఓటు హక్కు వినియోగించుకున్న జగదీశ్వర్ గౌడ్ దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



స్వగ్రామం నల్లగండ్ల గ్రామంలోని అక్షయ ఫౌండేషన్ స్కూల్ నందు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్.. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యం,ప్రజల హక్కులు కాపాడబడాలి అంటే ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యత..

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి లోని శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో పోలింగ్ స్టేషన్ 12 లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. అనంతరం, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ లను పర్యవేక్షించారు. ప్రజలందరూ మళ్ళీ కెసిఅర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. గత నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి తో మళ్ళీ బిఆర్ఎస్ రావాలని ఆశిస్తున్నారు..కాబట్టి మల్కాజ్గిరి ప్రజలందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న సిపిఐ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు సుగుణ రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, దాసరి ప్రసాద్, అందోజు నిఖిల్, దాసరి నారాయణ, మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# నాలుగో విడతలో 63% పోలింగ్



న్యూఢిల్లీ : సోమవారం జరిగిన లోక్‌సభ నాలుగో విడత ఎన్నికలలో మొత్తం మీద 62.9 శాతం పోలింగ్ నమోదైంది. తొమ్మిది రాష్ట్రాలు, ఒక్క కేంద్రపాలిత ప్రాంతంలో ఈ దఫా 96 స్థానాలకు పోలింగ్ జరిగింది. 1717 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో ఒకే విడతలో అసెంబ్లీ , లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ దఫా ఎన్నికలతో ఇక దక్షిణ భారతదేశంలో పోలింగ్ ప్రక్రియ పూర్తి అయింది.పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 76 శాతం, తరువాతి క్రమంలో మధ్యప్రదేశ్‌లో దాదాపు 69 శాతం, జార□ండ్‌లో 64 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 58 శాతం, బీహార్‌లో 56 శాతం వరకూ ఓట్లు పోలయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో 25, తెలంగాణలో 17, బీహార్‌లో 5, జార□ండ్‌లో 4, మధ్యప్రదేశ్‌లో 8, మహారాష్ట్రలో 11, ఒడిశాలో 4, ఉత్తరప్రదేశ్‌లో 13, పశ్చిమబెంగాల్‌లో 8, జమ్మూ కశ్మీర్‌లో శ్రీనగర్ ఒక్కస్థానానికి నేడు పోలింగ్ జరిగిందని ఎన్నికల సంఘం తెలిపింది. నిర్ధారితంగా ఉండే సాయంత్రం ఆరుగంటలకు ముగిసే పోలింగ్ సమయానికి దాదాపుగా 63 శాతం మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. అయితే క్యూ లైన్లలో ఉండే వారందరికీ ఓటింగ్ అవకాశం ఇవ్వడంతో, కొన్ని ప్రాంతాలలో రాత్రి పదిగంటల వరకూ కూడా ఓటర్లు నిలిచి ఉండటంతో ఓటింగ్ శాతం దాటిపోతుందని భావిస్తున్నారు. ఈ నాలుగవ దఫా పోలింగ్‌లో మొత్తం 96 స్థానాలు ఉండగా, వీటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపితే 42 స్థానాల వరకూ అంటే 44 శాతం వరకూ ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నాయని గణాంకాలతో వెల్లడైంది. ఈ దఫా ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన సీనియర్ నేతలు కూడా బరిలో ఉన్నారు. కేంద్ర మంత్రులు గిరిరాజ్ సింగ్, అజయ్ మిశ్రా , శత్రఘ్ను సిన్హా, అసదుద్దిన్ ఒవైసీ ఇతర నేతలు కూడా ఉన్నారు. టిఎంసి ప్రముఖ నేతలు కూడా బరిలో ఉండటంతో ఈసారి పోలింగ్‌కు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఎస్‌పి నేత అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి, ఒమర్ అబ్దుల్లా వంటి ప్రముఖులు కూడా తమ బలం పరీక్షించుకుంటున్నారు. దేశంలో తదుపరి ఐదో విడత పోలింగ్ ఈ నెల 20వ తేదీన జరుగుతుంది.

## హైదరాబాద్‌లో స్వల్ప ఉద్రిక్తత





పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న వేళ రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఎమ్ఐఎమ్ ఎంపి అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ, బిజెపి ఎంపి అభ్యర్థి మాధవీలత అనుకోకుండా ఎదురుపడ్డారు. ఈ ఘటన పాతబస్తీ బీబీ బజార్ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఇద్దరు అభ్యర్థులు తమ అనుచరులు, సెక్యూరిటీతో తమ తమ వాహనాల్లో వచ్చారు. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్త వాతావరణాన్ని తలపింపజేసింది. ఇరు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నినాదాలు చేశారు. మాధవీలతకు వ్యతిరేకంగా ఎంఐఎం కార్యకర్తలు, అసదుద్దీన్‌కు వ్యతిరేకంగా బిజెపి కార్యకర్తల నినాదాలతో మారుమోగింది. ఎటూ కదలనీయకుండా కార్యకర్తలు ఇద్దరు అభ్యర్థుల వాహనాలు చుట్టుముట్టారు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇరు వర్గాలను నచ్చజెప్పి పరిస్తితిని శాంతింప జేశారు. భారీ బందోబస్తు మధ్య ఇద్దరు అభ్యర్థుల వాహనాలను అక్కడ నుంచి పంపించివేశారు. దీంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

పార్లమెంట్ అభ్యర్థుల పోలింగ్ వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో సోమవారం ప్రశాంతంగా సాగింది. ఉదయం వేలలో పోలింగ్ కేంద్రాలకు స్వల్పంగా జనం వచ్చారు. 9 గంటల తర్వాత నుంచి ఓటర్ల రద్దీ పెరిగింది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య మైలారం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పెర్కవేడు, రాయపర్తి పోలింగ్ కేంద్రాలు సందర్శించి పోలింగ్ సరళి తెలుసుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పెర్కవేడు, కొండాపురం పోలింగ్ కేంద్రాలు సందర్శించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

### ఇల్లందలో పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు







ఈవిఎం లను సీజ్ చేస్తున్న అధికారులు

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. అనంతరం ఆయన ఎన్నికల పోలింగ్ శాతం ఎంత జరిగిందని వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ సజావుగా జరిగేలా చూడాలని, అందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసీ భిక్షపతి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
14-05-2024



# వర్ధన్నపేట మండలంలో ప్రశాంతంగా పోలింగ్

### గంటపాటు మొరాయించిన ఈవీఎంలు, ఓటర్ల అసహనం







**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాల, ఫుస్కోస్ హైస్కూల్ లో ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం 4 గంటల సమయానికే చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని 208 పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు గంట పాటు మొరాయించడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. ఇది మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రాధ్యక్షుడు వర్ధన్నపేటలోని ఫుస్కోస్ హైస్కూలులోని 203 బూత్ లో ఓటు వేయగా, డీసీసీబీ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు ఐనవోలు మండల కేంద్రంలోని 168 పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎంపీ అభ్యర్థులు ఆరూరి రమేష్, కడియం కావ్యలతో పాటు వరంగల్ కమిషనర్ అంబర్ కిషన్ ఝా స్థానిక పోలింగ్ కేంద్రాలకు వచ్చి పోలింగ్ సరళిని పరిశీలించారు. సాయంత్రం 5 గంటల వరకు 66 శాతం ఓటింగ్ నమోదు కాగా సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం ఇవ్వడంతో ఓటింగ్ శాతం కొద్దిగా పెరిగే అవకాశముంది. పోలింగ్ అనంతరం ఈవీఎంలను కట్టుదిట్టమైన భద్రత మధ్య వరంగల్ ఎనుమాముల మార్కెట్ కు తరలించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న చైర్ పర్సన్ పద్మావతి

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి తన భర్త మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి తో కలిసి పట్టణంలోని విజయమేరి పాఠశాలలో ఏర్పాటు చేసిన 56వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు.

## ఎడపల్లి మండలంలో 80 శాతం పోలింగ్

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలంలో సోమవారం నిర్వహించిన లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ ముగిసే సమయానికి గాను 80 శాతం మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎడపల్లి మండల మొత్తంలో 80 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ మేరకు గ్రామాలవారిగా నమోదైన పోలింగ్ వివరాలిలా ఉన్నాయి. ఎడపల్లిలో 77.46 శాతం,ఠాణాకలాన్ లో 74 శాతం, బ్రాహ్మణపల్లిలో 85.03 శాతం, కుర్నపల్లిలో 79.18 శాతం, నెహ్రూనగర్ లో 72.19 శాతం, మంగల్పాహాడ్ లో 84.26 శాతం, జానకంపేట్ లో 76.68 శాతం, ఏఆర్పీ క్యాంప్ లో 72.84, అంబంలో 85 శాతం, ధర్మారంలో 84.6 శాతం, ఎమెస్సి ఫారంలో 84 శాతం, జంలంలో 79.4 శాతం, జైతాపూర్ లో 77.77 శాతం, పోచారంలో 82.4 శాతం, వడ్డేపల్లిలో 84 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికలు..





**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలంలో లోక్సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఐదున్నర గంటల నుండి ప్రారంభమైన మాక్ పోలింగ్ 7గంటల వరకు కొనసాగగా, 7గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుండి తమ ఓటును వేయడానికి ఓటర్లు ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున క్యూలలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో మధ్యాన్నం పోలింగ్ కేంద్రాల వద్ద సందడి కనుమరుగైంది. కాగా సాయంత్రం నాలుగు గంటల నుండి పోలింగ్ కేంద్రాల్లో సందడి వాతావరణం కనబడింది. తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కొరకు విచ్చేసిన కొందరు ఓటర్లు 2 ఈవిఎంలు కనబడడంతో ఒకింత తడబాటుకు లోనయ్యారు. తాము వేయాలనుకున్న గుర్తును గుర్తించడంలో తికమక పడ్డారని కొందరు అభిప్రాయపడగా, తాము కోరుకున్న అభ్యర్థికి ఓటు వేసిన అనంతరం వివిప్యాట్ లలో నిక్షిప్తమైన తమ ఓటును చూసుకోవడం జరిగిందని పలువురు ఓటర్లు తెలిపారు. మండలంలోని జాన్కంపేట్, ఠాణాకలాన్, కుర్నపల్లి, మంగల్పాహాడ్ గ్రామాలతోపాటు ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పలువురు అధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్ట చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఎడపల్లి లో పోలింగ్ సరళిని పరిశీలించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎడపల్లి మండల కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ పరిదిలోనే గాక రాష్ట్ర వ్యాప్తంగా రైతులు,మహిళలతో పాటు వివిద వర్గాల వారు కాంగ్రెస్ పార్టీ పట్ల ఎనలేని ఆదరణ చూపుతున్నారని, దీన్ని భట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధుల గెలుపు ఖాయంగా కనిపిస్తుందని అన్నారు. గత ఐదు నెలల కాలంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనచూసి ఇచ్చిన మాట ప్రకారం ఐదు గ్యారెంటీలు అమలు చేసినందుకు గాను ప్రజలు మళ్లీ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులు బారీ మెజారిటీతో గెలవ బోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులిశ్రీనివాస్, పార్టీ నాయకులు కామప్ప, ఎల్లయ్యయాదవ్, లింగం, కరుటూరి నారాయణ, మల్కారెడ్డి, బిల్లారాంమోహన్, తదితరులున్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో నవ్యభారతి విద్యార్థుల ప్రతిభ

### 100 శాతం ఉత్తీర్ణత, 12 మందికి 420కు పైగా మార్కులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం**











సి బి ఎస్ సి పదవ తరగతి ఫలితాల్లో నగరంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ విద్యా సంవత్సరానికి గాను పాఠశాల విద్యార్థుల్లో రిషిక్ రెడ్డి 453 / 500, మణికంఠ రెడ్డి 443/ 500, అక్షయ్ రామ్ రెడ్డి 441/500, వెన్నెల 440/ 500, శరణ్య రెడ్డి 438 /500, కీర్తి 437/ 500, బాలాజీ 434/ 500, హజీరా మావిన్ 433 / 500, రెహన్ రెడ్డి 432 / 500, వర్ధన్ రెడ్డి 431/500, అను రెడ్డి 427/500, ఫరెహ 420/ 500 పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు 420 కి పైగా 453/500 వరకు మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించామని సంతోషం వ్యక్తం చేశారు. వీరి విజయానికి వెనుక ప్రత్యేక పాఠ్య ప్రణాళిక రూపొందించి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించిన ప్రిన్సిపల్ శ్రీదేవికి, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అదేవిధంగా సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తను పరామర్శించిన బిజెపి ఎంపీ అభ్యర్థి అరవింద్..

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



బోధన్ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడ్డ బిజెపి కార్యకర్తను నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పరామర్శించారు. సోమవారం పట్టణంలోని పోలింగ్ కేంద్రం వద్ద చేతి గుర్తుకు ఓటెయ్యాలని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారని బిజెపి కార్యకర్త నందిపేట నవీన్ అడ్డుకోవడంతో, కాంగ్రెస్ కార్యకర్తలు నవీన్ పై ఇటుకరాయితో దాడి చేయడంతో నవీన్ తలకు గాయాలు అయ్యాయని బిజెపి నాయకులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ అరవింద్ కార్యకర్తను ఫోన్లో పరామర్శించి వెంటనే బోధన్ పట్టణంలోని నవీన్ నివాసానికి వెళ్లి మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని 69వ పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న క్రమంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేయడం సరి కాదని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యకర్తపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, నర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

## నిర్ణీత సమయానికి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ బూత్ లలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు ముందే అనేక మంది ఓటర్లు పోలింగ్ బూత్ ల వద్దకు తరలివచ్చి, క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**



కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తన ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఉదయాన్నే జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ ప్రభుత్వ బాలుర ఐ.టీ.ఐ లో గల 206 పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

నిజామాబాదు జిల్లా కేంద్రంలోని బాల భవన్ కేంద్రంలో 35వ పోలింగ్ బూత్ లో నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో ఉదయం 7 గంటల నుంచి ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. సాయంత్రం 6 గంటల లోపు ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

TIMES OF VARTHA (14-05-24)F_times of varha main (13-2).qxd 5/14/2024 6:03 AM Page 6

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
14-05-2024


# పోలింగ్ కేంద్రాలలో ఎంపీ అభ్యర్థి అరవింద్ హల్చల్

### బురఖా తీయకుండా ఓటర్ ను ఎలా గుర్తిస్తారు..?

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలలో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ హల్చల్ సృష్టించారు. మైనారిటీ ఏరియాలలో మహిళలను బురఖా తీయకుండా లోపలికి అనుమతించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి చర్యలకు పాల్పడడం పట్ల సంబంధిత ఎన్నికల సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న సందర్భంగా మైనారిటీ ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఇందులో భాగంగా ఖిల్లా రోడ్డు లోని గోల్డెన్ జూబ్లీ స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో బురఖా ధరించి మహిళలు కొందరు ఓట్లు వేసేందుకు లైన్లో నిలబడి ఉండగా ఈ విషయంపై పోలింగ్ కేంద్ర ప్రిసైడింగ్ ఆఫీసర్ ను అరవింద్ నిలదీశారు. పోలింగ్ కేంద్రంలోకి బురకాలు తీయకుండా వచ్చిన మహిళలను ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. అసలు ఎన్నికల నియమావళి పాటిస్తున్నారా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవంగా ఓటరుకు సంబంధించిన అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే ఓటు వేసేందుకు లోనికి అనుమతించే క్రమంలో బురఖా ధరించి ఉండగా సంబంధిత ఓటరు వారిని ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో బుర్కా తీయకుండా ఓటు వేయద్దని సూచించారు. ఇదిలా ఉండగా అంతకు ముందు పోలింగ్ బూత్ వద్ద బిజెపి కార్యకర్తలను పోలీసులు అకారణంగా పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారని అరవిందు పోలీసు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద యువత గుమిగూడి ఉండటంపై పోలీసు అధికారులను ప్రశ్నించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు జరుగుతున్నరా అని ఆరా తీశారు. డిపార్ట్మెంట్ అంతా చెంచాగిరి చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా బురఖాలేని మహిళలకు మాత్రమే ఓటు హక్కు కల్పించాలని ఎన్నికల కమిషన్ కు అరవింద్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

## ఓటు వేసేందుకు అమెరికా నుంచి వచ్చిన అరుణ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోగుల అరుణ్ అమెరికా నుంచి నిజామాబాదుకు వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిజామాబాద్ నగరంలోని మారుతీ నగర్ కు చెందిన తుమ్మల భూపాల్ రెడ్డి కుమారుడు అమెరికాలో మాస్టర్స్ చదువుతున్నడు, బాల్కొండ నియోజక వర్గంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన పోగుల అరుణ్ సిఏ పూర్తి చేసి అమెరికాలో డెలాయిట్ లో ఉద్యోగం చేస్తున్నాడు. పార్లమెంట్ ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకోవడానికి అమెరికా నుంచి వచ్చి ఓటు వేశాడు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. వచ్చే నెలలలో ఇండియాకు రావాల్సి ఉండగా పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ముందుగా మూడు నెలల జీతం వదులుకొని వచ్చానని తెలిపారు. ఇక్కడే ఉన్న ఎంతోమంది ఓటు వేయడంలో బాధ్యత మరచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## రేవణ్ణకు బెయిల్ మంజూరు



కిడ్నాప్ కేసులో జెడిఎస్ ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణకు ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. రేవణ్ణ కుమారుడు, హసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ ఒక మహిళపై లైంగిక దాడి జరిపినట్లు ఆరోపణలు రాగా ఆ మహిళను రేవణ్ణ కిడ్నాప్ చేసినట్లు కేసు నమోదైంది. దీంతో రేవణ్ణను పోలీసులు మే 4న అరెస్టు చేసి జుడిషియల్ రిమాండ్‌కు పంపారు. సోమవారం రేవణ్ణ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్ గజానన్ షరతులతో కూడిన బెయిల్‌ను రేవణ్ణకు మంజూరు చేశారు. కాగా..అంతకుముందు రేవణ్ణకు విధించిన మూడు రోజుల జుడిషియల్ కస్టడీ మే 8వ తేదీకి ముగియగా 17వ అదనపు చీఫ్ మెట్రోపలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఆయనను హాజరుపరచగా ఆయనకు మే 14 వరకు ఏడు రోజులపాటు జుడిషియల్ కస్టడీని పొడిగించారు. తన తల్లిపై ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దాడి జరిపినట్లు కిడ్నాప్‌నకు గురైన మహిళ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రేవణ్ణపై కేసు నమోదైంది. ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వకుండా అడ్డుకునేందుకు ఆ మహిళను రేవణ్ణ కిడ్నాప్ చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇదే కేసులో రేవణ్ణ అనుచరుడు సతీష్ బాబన్నను కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా మాజీ ప్రధాని, జెడిఎస్ అధినేత హెచ్ దేవెగౌడ మనవడైన ప్రజ్వల్ రేవణ్ణ లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ కర్నాటకలో ఏప్రిల్ 26న జరగగా మరుసటి రోజు ఏప్రిల్ 27న దేశం విడిచి వెళ్లిపోయారు. ఆయనను వెనక్కు తీసుకువచ్చేందుకు కర్నాటక పోలీసులు ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీసు జారీచేశారు. జెడిఎస్ సిట్టింగ్ ఎంపి అయిన ప్రజ్వల్ రేవణ్ణ హసన్ లోక్‌సభ స్థానం నుంచి ఈసారి కూడా పోటీ చేశారు. బిజెపి-జెడిఎస్ కూటమి అభ్యర్థిగా ఆయన పోటీ చేశారు.

## గ్రామీణ స్థాయిలో ఊషూ క్రీడను మరింత ప్రాచుర్యం చేయాలి

### ఖేలో ఇండియాలో రాష్ట్రం నుంచి మహిళల ప్రాతినిధ్యాలు అధికంగా ఉండాలి

### రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్సార్ ప్రైమ్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఊసు క్రీడాంశాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాం ఆయా జిల్లాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో మరింత ప్రాచుర్యం చేయడంతో పాటు ఆ ప్రాంత క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ఊషూ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్సార్ ప్రేమ్ రాజ్ సూచించారు. నిజామాబాద్ జిల్లా ఊషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లో వివిధ జిల్లాల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్రా వ్యాప్తంగా 26 జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరైనారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేస్తూ ఈ క్రీడను ప్రతి జిల్లాల్లో, గ్రామ స్థాయిలో అ క్రీడా శాఖలను నిర్వహించడానికి నిర్ణయించారు. అంతేకాకుండా గ్రామస్థాయిలో యువతకు వుషూ క్రీడలో శిక్షణను ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడానికి వారిలో ఉన్న ప్రతిభ నైపుణ్యతలను వెలికి తీసి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసే విధంగా నిర్ణయించారు. అంతేకాకుండా ఖేలో ఇండియా వుషూలో మహిళాల జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధికంగా మహిళాలు పాల్గొనే విధంగా కార్యాచారణ రూపొందించారు. ఈ సమావేశంలో తెలంగాణ అమేచ్చుర్ ఊషూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్సార్ ప్రేమ్ రాజ్, కార్యదర్శి అబ్దుల్ ఓమర్, జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తన్న పరిశీలకులుగా, ఊషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకునిగా అశోక్ ముఖసి (కర్ణాటక) హాజరైన్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్‌పై టి- కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్‌పై టి-కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియామవళికి విరుద్ధంగా కెటిఆర్ ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేశారని ఈ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కెటిఆర్‌పై చర్యలు తీసుకోవాలని టి- కాంగ్రెస్ కోరింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండలములో ఎంపీ ఎన్నికలు ప్రశాంతగా ముగిషాయి. మండలంపరిది ఎన్నికల బూత్ స్థాయిలలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండ మాక్లూర్ ఎ ఎస్ ఐ గంగాధర్ ఆద్వార్యములో పోలీస్ నిగ ఏర్పాటు చేశారు. మాణిక్ బండార్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జరుగుచున్న ఎన్నికల బందోబస్తును, నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ ఎడ్డీ తనిఖీచేసి ఓటర్లకి ఎన్నికల సోబ్బందికి ఎలాంటి అవరోధం కలుగకుండా తీసుకోవాలసిన సూచనలు చేశారు. నిజామాబాద్ జిల్లాపరిషత్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు, స్వంత గ్రామం వెంకటపూర్ లో ఓటుహక్కు వినియోగించుకొన్నారు. ఆర్మూర్ నియోజగవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్లె ఆశన్నగారి జీవన్ రెడ్డి, మాక్లూర్ పోలింగ్ బూతులను సందర్శించారు. వారిపార్టీ కార్యకర్తలను పోలింగ్ ఎలాజరిగింది, ఎవరికి అనుగుణంగా ఉన్నదని తెలుసుకొన్నారు. మాక్లూర్ కేంద్రములో 192 లో 1211 ఓటర్లకు గాను 907.192 లో 1093 కు 793.193 లో 1177 లో 887.194 లో 993 కు 720 ఓటర్లు ఓటు హక్కు వినియోగించున్నారు. మొత్తం మీదట, 4424 ఓటర్లకు గాను 3307ఓటర్లు ఓటు వేశారు. మాక్లూర్ కేంద్రంలో మొత్తం 74.86 % నమోదయ్యింది. మాక్లూర్ మండల పరిధి 69.21 % నమోదయ్యోంది.

## న్యాయవాద సంక్షేమ నిధి కేటాయింపు పట్ల బార్ అసోసియేషన్ హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రాష్ట్రం లోని న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ. 100 కోట్ల విడుదల చేస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రతినిధులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షలు పెంచాలని, న్యాయవాదుల సంక్షేమం కోసం ఇళ్ల స్థలాలు కేటాయించాలని, న్యాయవాద వృత్తిలో నూతనంగా వస్తున్న జూనియర్ న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్, స్టైఫండ్, ఆఫీస్ నెలకొల్పేందుకు ఆర్థిక సాయం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

మండలంము గ్రామాల్లో ప్రశాంతంగా పార్లమెంటు ఎన్నికల పర్వం ముగిసినవి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా ఓటర్లు వినియోగించుకున్నారు.




# ప్రశాంతంగా పోలింగ్ - బారులుతీరిన ఓటర్లు

### సత్ఫలితాలు ఇచ్చిన ఓటరు అవగాహన కార్యక్రమాలు

### అదనపు కలెక్టర్ తో కలిసి పోలింగ్ స్థితిగతుల పర్యవేక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్






లోక్ సభ ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. 7 శాసనసభా నియోజకవర్గాల పరిధిలో 1808 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ జరిపిన అనంతరం అన్ని చోట్ల ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పోలింగ్ ప్రారంభ సమయానికే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ లలో నిలబడి తమ చైతన్యాన్ని చాటుకున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచాలనే కృతనిశ్చయంతో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. ఓటరు అవగాహన కార్యక్రమాలతో పాటు, ఇంటింటికి ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయడం, పట్టణ ప్రాంతాలలో గత ఎన్నికలలో పోలింగ్ తక్కువగా నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఆదర్శ పోలింగ్ స్టేషన్లను, మహిళలు, దివ్యంగులు, యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఓటర్ల దృష్టిని ఆకర్షించింది. ఫలితంగా 2019 పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత ఎన్నికల్లో నిజామాబాదు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో గణనీయంగా ఓటింగ్ శాతం పెరిగింది. పోలింగ్ సమయాన్ని ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సమయాన్ని పెంచడం కూడా ఓటింగ్ శాతం పెరగడానికి దోహదపడింది. 2019 ఎన్నికల్లో సగటున 68.37 శాతం ఓటింగ్ జరుగగా, ప్రస్తుత ఎన్నికల్లో పోలింగ్ ముగియడానికి మరో గంట వ్యవధి మిగిలి ఉండగానే సాయంత్రం ఐదు గంటల సమయానికే 67.96 శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ సమయం ముగిసినప్పటికీ పలు పోలింగ్ స్టేషన్ల వద్దకు చేరుకున్న ఓటర్లకు ఓటింగ్ అవకాశం కల్పించారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి ఎన్నికల్లో మొదటి 2 గంటలకే సగటున 10.91 శాతం ఓటింగ్ నమోదయ్యింది. అనంతరం కూడా అంతకంతకూ ఊపందుకుంది. ఉదయం 11 గంటల సమయానికి 28.26 శాతం జరిగిన ఓటింగ్, మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 45.67 శాతానికి, మధ్యాహ్నం 3 గంటల సమయానికి 58.70 శాతానికి, సాయంత్రం 5 గంటల సమయానికి 67.96 శాతానికి చేరుకుంది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివస్తూ ఓటు వేసిన జిల్లాలోని ఓటర్లందరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. నియోజకవర్గాల వారీగా మహిళలు, యువత, దివ్యంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్లు ప్రజలను ఆకర్షిస్తూ, ఓటింగ్ ప్రాధాన్యత గురించి అందరినీ ఆలోచింపజేసాయని కలెక్టర్ అన్నారు. గత ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ జరిగిన నియోజకవర్గాలపై, ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ స్వీప్ కార్యకలాపాలలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇచ్చాయని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద సాయుధ బలగాలను మోహరించడం జరిగిందన్నారు. కాగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉదయం వేళలోనే జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ లోని పోలింగ్ బూత్ వద్దకు చేరుకొని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఉదయం నుంచి మొదలుకుని ఓటింగ్ ముగిసేంత వరకు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషన్లలో కొనసాగిన పోలింగ్ తీరుతెన్నులను, ఓటింగ్ సరళిని అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. ఆయా పోలింగ్ బూత్ లలో నెలకొని ఉన్న పరిస్థితులను కంట్రోల్ రూమ్ మానిటర్ లలో ప్రత్యక్షంగా వీక్షిస్తూ, ఎక్కడైనా చిన్నచిన్న లోటుపాట్లను గమనించిన వెంటనే సంబంధిత అధికారులను, సెక్టోరల్ ఆఫీసర్లను అప్రమత్తం చేస్తూ పరిస్థితులను చక్కదిద్దారు.



TIMES OF VARTHA (14-05-24)F_times of varha main (13-2).qxd 5/14/2024 6:03 AM Page 7





## ఓట్ల వారణాసిలో

# మోడీ భారీ రోడ్‌షో

ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం సాయంత్రం నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో ప్రారంభించడానికి ముందు లంక ప్రాంతంలోని మాలవ్య చౌరస్తా వద్ద ఉన్న విద్యావేత్త, సంఘ సంస్కర్త మదన్ మోహన్ మాలవ్య విగ్రహానికి ప్రధాని మోడీ పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్న ప్రధాని మోడీ వెంట ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రోడ్‌షోలో పాల్గొన్నారు. 7వ దశ లోక్‌సభ ఎన్నికలలో జూన్ 1న వారణాసి స్థానానికి పోలింగ్ జరగనున్నది. ప్రధాని మోడీ వరుసగా మూడవ పర్యాయం ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. మాత్రాశక్తికి ప్రతిరూపంగా కాషాయ రంగు వస్త్రాలు ధరించి మహిళలు పెద్ద సంఖ్యలో మోడీ ప్రయాణిస్తున్న వాహనం ముందు నడిచారు. మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, మహేశ్వరి, మార్వారీ, తమిళ, పంజాబీ తదితర భాషలకు చెందిన ప్రజలు 11 జోన్లలోని 100 పాయింట్ల వద్ద ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికారు. శంఖనాదాలు, డోలు, డమరుక వాయిద్యాల హోరుతో రోడ్‌షో మార్మోగిపోయింది. రోడ్‌షో మార్గం పొడవునా కాశీ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తుల కటౌట్లను అమర్చారు. సంత్ రవిదాస్ గేట్, అస్సీ, శివాల, సోనార్‌పురా, జంగంబాడి, గోదౌలియా మీదుగా రోడ్‌షో కాశీ విశ్వనాథుని ఆలయం వరకు సాగింది. అనంతరం గంగానదిలో పుణ్య స్నానమాచరించిన మోడీ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బిఎల్‌డబ్లు అతిథిగృహంలో ప్రధాని మోడీ రాత్రి బసచేశారు. కాశీ విశ్వనాథుని మందిరం నుంచి బయల్దేరిన ప్రధాని మోడీ కాన్వాయ్ మైదాగిన్ చౌరహా, కబీర్‌చౌర, లాహురబీర్ తేలియాబాగ్ తిరాహా, చౌకాఘాట్ చౌరాహా, లక్డీ మండి, కంటోన్మెంట్ ఓవర్‌బ్రిడ్జి, లహోర్తరా, మండూవాదీ చౌరహా, కాకర్‌మట్ట ఓవర్‌బ్రిడ్జి ప్రాంతాల మీదుగా బిఎల్‌డబ్లు అతిథిగృహం చేరుకుంది.

## రూ.41 లక్షల రివార్డు కలిగిన 14 మంది నక్సల్స్ అరెస్ట్

మొత్తం 41 లక్షల రివార్డు కలిగి ఉన్న14మంది నక్సల్స్ ఛత్తీస్‌గడ్ లోని బీజపూర్ జిల్లాలో అరెస్ట్ అయ్యారని బీజపూర్ పోలీస్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వీరిలో ఆరుగురు మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారని తెలిపారు. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధి లోని ముత్వేండి అటవీ ప్రాంతం, పిడియా గ్రామాల్లో ఆదివారం డిఆర్‌జి, జిల్లా పోలీస్‌ల సంయుక్త బృందం వీరిని పట్టుకోగలిగిందని చెప్పారు. 14 మంది నక్సల్స్‌లో రేణు కొసవి , మంగ్లీ అవ్లంలకు ఒక్కొక్కరికి రూ. 8 లక్షల రివార్డు ఉంది. వీరిద్దరూ మిలిటరీ కంపెనీ నెంబరు 2 కు చెందిన వారు. గంగలూరు ఏరియా కమిటీ సభ్యులు బిచ్చెం యుయికా, షర్మిలా కుర్సం, లక్ష్మీతాటి ఒక్కొక్కరిపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. మరో నలుగురు క్యాడర్లకు రూ. 2లక్షల వంతున, మిగతా ఇద్దరికి లక్ష వంతున రివార్డులు ఉన్నాయని పోలీస్‌లు ప్రకటనలో వివరించారు. వారి దాచి ఉంచిన నాలుగు టిఫిన్ బాంబులు, రెండు కుకర్ బాంబులు, డిటొనేటర్లు, కార్డెక్సు వైర్, జిలటిన్ స్టిక్స్, ఫైర్‌క్రాకర్లు, మావోయిస్టుల సంబంధిత మెటీరియల్ వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈనెల 10న ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్‌ను హతమార్చడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారి వివరాలు పోలీస్‌లు ఇంకా తెలియజేయలేదు. అయితే ఈ ఎన్‌కౌంటర్ బూటకమని గ్రామస్థులు, ఉద్యమకారులు విమర్శిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను పోలీస్‌లు కొట్టి పారేశారు. వీరందరి తలపై నగదు బహుమతులున్నాయని వివరించారు.

# పట్టణాలలో మందకొండిగా.. పల్లెల్లో హుషారుగా..

## ముగిసిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికలు

- ఆలేరులో 82.52శాతం
- భువనగిరిలో 81.74 శాతం
- ఇబ్రహీంపట్నంలో 66.81 శాతం
- జనగాంలో 74.19 శాతం
- మునుగోడులో 83.52 శాతం
- నకిరేకల్ లో 77.08 శాతం
- తుంగతుర్తిలో 73.07 శాతం పోలింగ్




ఓటు హక్కును వినియోగించుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబం





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ ఉద్యమానికి పురుడు పోసిన భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లలోని ఏడు నియోజకవర్గాలలో చెదురు ముదురు సంఘటన మినహా ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఐకెపి సెంటర్లలో అన్నదాతల వరి ధాన్యాల కుప్పలు తడిసి ముద్దయ్యాయి. అయినప్పటికీ గ్రామీణ ప్రాంత ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు ఒకవైపు నిరసనలు తెలుపుతూనే బారులు తీశారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సరళి మందకొడిగా సాగినప్పటికీ నెమ్మది నెమ్మదిగా మహిళా ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీశారు. గ్రామీణ ప్రాంత ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో పోటీపడ్డారు. సీనియర్ సిటిజన్‌లు వారి వారి సహాయకులతో ఓటు వేసేందుకు పోలింగ్ బూత్ లకు చేరుకోవడం గామనార్హం. శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, మల్కాజ్గిరి డిసిపి పద్మజ,, మహేశ్వరం డిసిపి సునీతలతో పాటు ఆయా డివిజన్లో ఏసీపీలో పర్యవేక్షించారు.. ఓటర్ల ఓట్లు ఓటర్ల ఆలోచనలను ప్రతిబింబిస్తుంటాయి. ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

### రాజకీయ పార్టీలు డబ్బులను పంపిణీ చేయకుండానే స్వచ్ఛందంగా తరలివచ్చిన ఓటర్లు

ప్రజాస్వామ్య భారతావనిలో ఐదు సంవత్సరాలకు ఓసారి జరిగే ఓటర్ల పండుగ సందర్భంగా వారు వేసి ఓట్లతో ఓట్లతో భారత పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని ప్రజలు కల్పించనున్నారు. ప్రజాస్వామ్య విలువలతో కూడుకున్న విలువలతో నిజాయితీగా డబ్బు ప్రలోభాలకు లొంగకుండా వేసే ప్రతి ఓటు ప్రపంచానికి ప్రతిబింబ చేస్తుంది. ఈ నేపథ్యంలో 16 సార్లు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రలోభ పెట్టడం, ఓట్లు రాబట్టుకోవడం వీక్షించిన విషయం తెలిసిందే. కాగా 17వ లోకసభకు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో విరుముతున్న కోణం చోటుచేసుకుంది. ప్ర ప్రధానంగా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల షెడ్యూల్ అనంతరం నిర్వహించుకున్న రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లకు సమీకరించిన పార్టీ కార్యకర్తలకు వెచ్చించిన పైసలు మినహా, మండల వారీగా, గ్రామాల వారీగా మున్సిపాలిటీల వారిగా బాడవాడకు ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు అంతగా చేపట్టలేదని రాజకీయ విశ్లేషణకు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలపరంగా బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లతో ఓటు వేయించుకునేందుకు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేసిన ప్రచార ఖర్చు మినహా ప్రతి ఓటర్ కు 2000 రూపాయలు నుండి 2500 రూపాయల వరకు వెచ్చించిన విషయం తెలిసిందే. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ దశలో ఆయా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఓట్లను కొనుగోలు చేసుకునేందుకు పెద్దగా ఖర్చు పెట్టలేదఎన్న విషయం తెలిసిందే. నామమాత్రంగా బూత్ కమిటీలకు ఖర్చులు ఇవ్వడం మినహా పెద్దగా ఖర్చు పెట్టకపోవడం చర్చనీయంగా మారింది. అంతేగాక ప్రధాన రాజకీయ పార్టీలైన బిజెపి, టిఆర్ఎస్ లో ఓటర్లకు ఏ మాత్రం ఖర్చులు ఇవ్వలేదని ఓటర్లు చర్చించుకోవడం విశేషం. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒక్కొక్క ఓటుకు 300 రూపాయలు ఖర్చులు కింద తమ ప్రతినిధుల ద్వారా పంచినట్లు సమాచారం. ఈ నేపద్యంలో ఈ అరకొర 300 రూపాయలు కూడా పూర్తిస్థాయి కార్యకర్తలకు అందకపోవడంతో గొడవలకు తావిచ్చింది. ఏది ఏమైనా చరిత్రలో మొదటిసారి ఓటర్లకు కానీ డబ్బు ఖర్చు కాకుండా అభ్యర్థులకు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు వారికి నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోబోతున్నారు. చరిత్ర సృష్టించనున్నారు.

### ఈవీఎంలు సృష్టించిన గడబిడ

ప్రతి పోలింగ్ బూత్‌లో ఎలక్షన్ కమిషన్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం బరిలో 39 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్ అభ్యర్థుల గుర్తులకు కేటాయించిన గుర్తులకనుగుణంగా మూడు ఈవీఎంలను ఏర్పాటు చేశారు.మొదటి ఈవీఎం లో జాతీయ ప్రధాన రాజకీయ పార్టీల గుర్తుతో పాటు మరికొంతమంది స్వతంత్ర అభ్యర్థుల గుర్తులు ఉన్నాయి, రెండవ ఈవిఎం, మూడవ ఈవిఎంలలో స్వతంత్ర అభ్యర్థుల పేర్లు వారి గుర్తులను కేటాయించారు. కాగా గత కొన్ని రోజులుగా రాజకీయ పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన అనంతరం ఆ మేరకు గ్రామీణ ప్రాంత ఓటర్లలో, పట్టణ ప్రాంత నిరక్షరాస్య ఓటర్లలో వారి వారి గుర్తులు, ఏ ఈవీయంలో వారి గుర్తులు ఉంటాయో వివరంగా ఓటర్లకు ప్రచారం చేసిన దాఖలాలు లేవు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా వారి ఓట్లను ఏబీఎంలో భద్రపరిచిన అనంతరం గమనించిన విషయాన్ని సంబంధిత ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులతో పాటు జిల్లా రిటర్నింగ్ అధికారికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్ల టం గమనార్హం. ఈ నేపథ్యంలో పోలింగ్ అయిన ఓట్లలో ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వస్తాయో అన్న విషయంపై స్పష్టత రాజకీయ పరిశీలకులకు రావడం ప్రశ్నార్థకంగా మారుతుంది.



ఓటు హక్కును వినియోగించుకున్న భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల

# ఎపిలో పోలింగ్ హింసాత్మకం

హైదరాబాద్ :

ఎపిలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉద్రిక్తతలు, దాడులు, హింసాత్మ క ఘటనల నడుమ ముగిసింది. 120కి పైగా ఉద్రిక్త ఘ టనలు చోటు చేసుకున్నాయి. అధికార, ప్రతిపక్ష నేతల దాడులు, ప్రతిదాడులతో యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. సోమవారం సాయంత్రం 6 గంటలతో రా ష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ నియోజక వర్గాల్లోనూ పోలింగ్ క్రతువు పూర్తయింది. 6 గంటలకు ఇంకా క్యూ లో నిలబడ్డ వారికి మాత్రం ఓటు వేసే అవకాశాన్ని అధికారులు కల్పించారు. దాదాపు 70 శాతం పోలింగ్ శా తం నమోదైనట్లుగా ఎన్నికల అధికారులు భావిస్తు న్నా రు. కచ్చితమైన ఓటింగ్ శాతాన్ని ఇసి మంగళవా రం ప్రకటించే అవకాశం ఉంది. ఇక అభ్యర్థుల భవితవ్యం మొత్తం ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. వాటిని ప్రత్యేక నిబంధనల మధ్య సీల్ చేసి, ఆ ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నారు. ఎపిలోని మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొ త్తం 46, 389 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏ ర్పాటు చేసింది. ఈ ఎన్నికల వేళ శాంతి భద్రతలు కాపాడడం కోసం 1.06 లక్షల మంది భద్రతా సిబ్బందిని ఎ న్నికల సంఘం మోహరించింది. అయినప్పటికీ సమస్యాత్మక నియోజకవర్గాలు సహా చాలా చోట్ల హింసాత్మ క ఘటనలు చోటు చేసుకోవడం విశేషం. ఎపిలో మూ డు ని యోజకవర్గాల్లో పోలింగ్ సాయంత్రం 4 గంటలకే ము గిసి పోయింది. అరకు, పాడేరు, రంపచోడవరంలో పో లింగ్ సాయంత్రం 4 గంటలకే ముగిసింది. పాలకొండ, కురుపాం, సాలూరులో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. మిగిలిన 169 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్ జరిగింది.

### దాడులు, ప్రతిదాడులు

పోలింగ్ సందర్భంగా అధికార ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య దాడులు, ప్రతి దాడులు కొనసాగాయి. ఎపి ఎన్నికలు సోమవారం ఉదయం నుంచి ప్రారంభం కాగానే ఎక్కడో ఒక హింసాత్మక ఘటన జరుగుతూనే ఉంది. పోలింగ్‌లో ఘర్షణలు తలెత్తి, వైసిపి, జనసేన, టిడిపి నేతలు కలబడి కొట్టుకోవడం, రాళ్లు విసరురుకోవడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. తాడిపత్రి లాంటి చోట్ల ఏకంగా ఎస్‌పి వాహనంపైనే దుండగులు రాళ్లతో దాడి చేశారు. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతూనే పల్నాడు జిల్లాలో మొదలైన ఉద్రిక్తతలు వెంటవెంటనే వివిధ చోట్ల కూడా వెలుగులోకి వచ్చాయి. రెంటచింతల మండలం రెంటాలలో టిడిపి, వైసీపీ వర్గాలు పరస్పరం దాడికి దిగగా ముగ్గురు టిడిపి ఏజెంట్లకు గాయాలయ్యాయి. వీరిని ఆస్పత్రికి తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా మాచర్ల, పుంగనూరు, తాడిపత్రి, రైల్వే కోడూరు, గన్నవరం పెనమలూరు నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

### టిడిపి ఏజెంట్ల కిడ్నాప్

చిత్తూరు జిల్లా పుంగనూరు పరిధిలో ఏడుగురు పోలింగ్ ఏజెంట్లను వైసిపి నాయకులు ఎత్తుకెళ్లారు. ఎంపి అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఏజెంట్లు కిడ్నాప్ అయ్యారు. మరో స్వతంత్ర అభ్యర్థికి చెందిన పోలింగ్ ఏజెంట్లను సైతం కిడ్నాప్ చేశారు. పుంగనూరు పరిధిలోని మూడు పోలింగ్ కేంద్రాల టిడిపి ఏజెంట్లను కిడ్నాప్ చేశారు. సదుం మండలం బూరుగమందలో 188, 189, 190 కేంద్రాల టిడిపి ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సమయంలో వైసిపి నాయకులు కిడ్నాప్ చేశారు. కిడ్నాపైన వారిలో టిడిపి ఏజెంట్లు రాజారెడ్డి, సుబ్బరాజు, సురేంద్ర ఉన్నారు. వైసిపి నేతలే కిడ్నాప్ చేశారని టిడిపి నేతలు వెల్లడించారు. అదే విధంగా పీలేరులో ముగ్గురు ఏజెంట్లను కిడ్నాప్ చేశారని ఇసికి టిడిపి ఫిర్యాదు చేసింది. పోలింగ్ కేంద్రాల్లోకి చేరుకోలేని ప్రాంతంలో వదిలారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### టిడిపి ఏజెంట్లపై దాడి

పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాలలో టిడిపి ఏజెంట్లపై వైసిపి వర్గీయులు దాడికి పాల్పడ్డారు. మూకల దాడిలో ఇద్దరు టిడిపి ఏజెంట్లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలింగ్ ప్రారంభానికి ముందే పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాలలో గొడవలపై ఇసి ఆగ్రహం వ్యక్తం చేసింది. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం దలవాయిపల్లిలో కొందరు ఈవీఎంలు పగలగొట్టారు. పోలింగ్ నిలిచిపోగా, తమ పోలింగ్ ఏజెంట్ ను కిడ్నాప్ చేశారని జనసేన నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. హిందూపురంలో టిడిపి, వైసిపి నేతల మధ్య ఘర్షణ నెలకొంది. వైసిపి కార్యకర్తకు తీవ్ర గాయాలు కాగా, 2 కార్లు ధ్వంసం అయ్యాయి.

### తెనాలిలో ఉద్రిక్తత

గుంటూరు జిల్లా తెనాలిలో తీవ్రమైన ఘటన జరిగింది. ఎంఎల్‌ఎ శివకుమార్ క్యూలైన్‌లో నిలబడకుండా నేరుగా వెళ్లడంపై ఓ ఓటరు అభ్యంతరం తెలిపారు. లైన్‌లో నిలబడాల్సిందిగా కోరారు. దీంతో సహనం కోల్పోయిన ఎంఎల్‌ఎ ఓటరును చెంపపై కొట్టారు. వెంటనే ప్రతిఘటించిన ఓటరు ఎంఎల్‌ఎ చెంప కూడా చెళ్లుమనిపించారు. టిడిపి ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు వాహనాలపై వైసిపి శ్రేణులు దాడికి తెగబడగా, 3 వాహనాలు ధ్వంసం అయ్యాయి.

### పోలింగ్ అధికారులతో వైసిపి నేతల వాగ్వాదం

అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రభుత్వ పాఠశాలలోని 129 పోలింగ్ కేంద్రంలో పోలింగ్ అధికారులతో వైసిపి నాయకులు వాగ్వాదానికి దిగారు. తమ పార్టీకి చెందిన ఏజెంట్లను అనుమతించలేదంటూ పోలింగ్ కేంద్రంలోకి వైసిపి నాయకులు దూసుకొచ్చి గందరగోళం సృష్టించారు. ఏజెంట్లు సకాలంలో రాకపోవడంతోనే అనుమతించడం లేదని అధికారులు తేల్చి చెప్పారు. వైసిపి నాయకులు పోలింగ్ కేంద్రంలోకి రావడంపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఆదివారం సాయంత్రమే ఏజెంటు పాసులు తీసుకోవాలని అధికారులు కోరారు. నిబంధనలు పెట్టినా పాసులకు దరఖాస్తు వైసిపి ఏజెంట్లు చేయలేదు. సోమవారం నేరుగా పోలింగ్ కేంద్రానికి వచ్చి పాసులు ఇవ్వాలన్నారు. దీంతో పాసులు ఇచ్చేందుకు పోలింగ్ అధికారులు నిరాకరించారు. పోలింగ్ అధికారులతో వైసిపి నాయకులు వాగ్వాదానికి దిగారు. గొడవ చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

### వైసిపి దౌర్జన్యం

అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పాపక్కగారిపల్లెలో వైసిపి దౌర్జన్యానికి పాల్పడ్డారు. పోలింగ్ కేంద్రాల నుంచి టిడిపి ఏజెంట్లను వైసిపి నాయకులు బయటకు లాగేశారు. 201వ పోలింగ్ కేంద్రంలో టిడిపి ఏజెంట్లను బయటకు లాగేయడంతో ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. మరోచోట టిడిపి ఏజెంట్‌పై వైఎస్సార్సీపీ కార్యకర్తలు దాడి చేశారు. టిడిపి ఏజెంట్ వాహనం ధ్వంసం చేసి, ఏజెంట్ ఫారాలు లాక్కెళ్లారు. సుభాష్ అనే టిడిపి ఏజెంట్‌ను కిడ్నాప్ చేశారు. అదే విధంగా వైఎస్సార్ జిల్లా చాపాడు మండలం చిన్న గులవలూరులో వైసిపి నేతలు దౌర్జన్యానికి పాల్ప డ్డారు. టిడిపి ఏజెంట్లను బయటకు లాగేశారు. వైసిపి కార్యకర్తలను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించడంపై టిడిపి అభ్యంతరం తెలిపింది.

### ఏజెంట్లుగా రాజీనామా చేసిన వాలంటీర్లు

శ్రీశైలంలోని 4, 5 పోలింగ్ కేంద్రాల్లో వైసిపి ఏజెంట్లుగా రాజీనామా చేసిన వాలంటీర్లు ఉన్నారు. రాజీనామా చేసిన వాలంటీర్లను ఏజెంట్లుగా కూర్చోపెట్టొద్దని ప్రతిపక్ష పార్టీల డిమాండ్ చేశారు. పోలింగ్ ఏజెంట్లుగా ఉన్న మాజీ వాలంటీర్లు ఓటర్లను ప్రభావితం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏఈఆర్‌ఓకు ఫిర్యాదు చేశారు. కొడాలి నాని అనుచరుల హల్‌చల్ కృష్ణా జిల్లా గుడివాడలో అర్ధరాత్రి కొడాలి నాని అనుచరుల హల్‌చల్ చేశారు. నాగవరప్పడులో అర్ధరాత్రి తలుపులు బాది రోడ్ల మీదకి రావాలని పిలిచారు. టిక్ పెట్టుకున్న కొంతమందికి డబ్బులు ఇచ్చారు. దీంతో కొందరికే డబ్బులు ఇస్తున్నారు ఏంటని స్థానికులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ప్రజలపై ఎదురు దాడి చేసేందుకు కొడాలి నాని అనుచరుల యత్నించారు. జనం ఎదురు తిరగడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### టిడిపి కార్యకర్తలకు గాయాలు

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోయపల్లిలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. టిడిపి వర్గీయులను పోలింగ్ కేంద్రం నుంచి బయటకు పంపడంపై టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య ఘర్షణ తలెత్తింది. వైసిపి నాయకుల దాడిలో ఇద్దరు టిడిపి కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం పరిశావారిపాలెంలో ఓటు వేసేందుకు వచ్చిన యువకుడితో వైసిపి నాయకులు వాగ్వాదానికి దిగారు. టిడిపికి ఓటు వేయవద్దంటూ చెప్పారు. దీనిపై యువకుడు ప్రశ్నించడంతో వైసిపి శ్రేణులు దాడిచేశారు. యువకుడి తలకు స్వల్ప గాయం అయింది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం మొక్కపాడులో వైసిపి, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ తలెత్తింది. అదే విధంగా పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. కర్రలతో దాడులు చేసుకున్నారు. టిడిపి కార్యకర్త తలకు గాయం అయింది. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం నడికుడిలో టిడిపి నేత నెల్లూరు రామకోటయ్యపై వైసిపి నేతలు దాడి చేశారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం మల్లేపల్లిలో టిడిపి కార్యకర్తపై వైసిపి శ్రేణులు దాడికి పాల్పడ్డారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరు మండలం ముప్పాళ్లలో పోలింగ్ కేంద్రం వద్ద పలువురు ఓటర్లపై వైసిపి కార్యకర్తలు దాడి చేశారు.

### గన్నవరంలో ఉద్రిక్తత.. రాళ్లు రువ్వుకున్న వైసిపి, టిడిపి శ్రేణులు

కృష్ణా జిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉద్రిక్తత ఏర్పడింది. పోలింగ్ కేంద్రం వద్ద వైసిపి, టిడిపి కార్యకర్తలు ఘర్షణలకు దిగారు. రాళ్లు రువ్వుకున్నారు. ముస్తాబాద్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఈ వివాదం జరిగింది. వైసిపి అభ్యర్థి వల్లభనేని వంశీ, టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకటరావు ఒకేసారి అక్కడికి చేరుకోవడంతో ఇరు వర్గాలు ఎదురు పడ్డారు. ఆ సమయంలోనే అభ్యర్థుల సమక్షంలో కార్యకర్తలు తలపడడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. నాయకులను అక్కడి నుంచి తరలించారు. కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చినట్టు వెల్లడించారు.